క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే కాటసాని రోడ్‌షో

కొలిమిగుండ్ల: మండల పరిధిలో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి రోడ్‌షో, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి తెలిపారు. బెలుం, చింతలాయిపల్లె, నందిపాడు గ్రామాల్లో జరిగే రోడ్‌షోల్లో పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సంజామల: మండలంలో ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్ షో నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగ కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. అక్కంపల్లె, ఆర్.లింగందిన్నె, మిక్కినేనిపల్లె గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటిస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఐ జయచంద్ర

కోవెలకుంట్ల: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోవెలకుంట్ల సీఐ జయచంద్ర సూచించారు. శనివారం మండలంలోని గుళ్లదూర్తి, భీమునిపాడు గ్రామాల్లో కేంద్రబలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వబోమన్నారు. శాంతి భద్రతలకు భంగం కల్పించే వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల ఎస్‌ఐలు వరప్రసాద్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

కోవెలకుంట్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తూ కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 18 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. మూడవ గ్రామ సచివాలయ పరిధిలో ఆరుగురు, ఒకటి, ఐదు సచివాలయాల పరిధిలో నలుగురు, నాల్గవ సచివాలయ పరిధిలో ముగ్గురు, రెండవ సచివాలయంలో ఒకరు రాజీనామాలు చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సయ్యదు న్నీసాకు అందజేశారు.

నేడు గిరిజన ఆత్మీయ సమావేశం

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో ఆదివారం గిరిజన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కె శ్రీనివాసనాయక్ తెలిపారు. యువనేత కాటసాని ఓబులరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ట్రికార్ చైర్మన్ గుండాల సురేంద్ర, టీటీడీ బోర్డు సభ్యులు అశ్వర్థనాయక్ హాజరవుతారన్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి గిరిజన ప్రజాసంఘాలు, వైఎస్సార్‌సీపీ నాయకులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

మంత్రిని ఆశీర్వదించిన వేదపండితులు

డోన్ : ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని స్వగృహంలో శనివారం వేదపండితులు కలిసి ఆశీర్వదించారు. మంత్రిని శాలువాతో సత్కరించారు. ఎన్నికల్లో గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలని, రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని డోన్ అర్చక సంఘం ప్రతినిధులు ఆకాంక్షించారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి



ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని ప్రసాదరెడ్డి, ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని వైఎస్సార్‌సీపీ కొలిమిగుండ్ల ఇన్‌చార్జ్ కాటసాని ప్రసాదరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డితో కలిసి చింతలాయిపల్లె,ఎస్.చెన్నంపల్లె గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. డమ్మీ ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కారపాకుల లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబటి చంద్రమోహన్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, కొప్పుల నారాయణరెడ్డి,నీలం సంజీవకుమార్ రెడ్డి, జయరామకృష్ణ, భాస్కర్‌రెడ్డి, ఓబులేసు,రామేశ్వరరెడ్డి,జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

గోరుకల్లు నుంచి నీటి విడుదల

కొలిమిగుండ్ల: తాగునీటి అవసరాల కోసం గోరుకల్లు నుంచి అవుకు రిజర్వాయర్‌కు అధికారులు నీటిని విడుదల చేశారు. అవుకు రిజర్వాయర్‌కు సంబంధించిన సీపీడబ్ల్యూస్కీం నుంచి కొలిమిగుండ్ల మండలంలోని పలు గ్రామాలకు మంచినీటి సరఫరా జరుగుతుండేది. కొద్ది రోజుల క్రితం రిజర్వాయర్‌లో నీటి మట్టం తగ్గడంతో సీపీడబ్ల్యూస్కీం ద్వారా గ్రామాలకు నీటి సరఫరా ఆగిపోయింది. భూగర్భజలాలు అడుగంటి నీటి సమస్య ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారు. ఎమ్మెల్యే కాటసాని ప్రత్యేక చొరవ తీసుకొని గోరుకల్లు నుంచి అవుకు రిజర్వాయర్‌కు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయించారు. స్కీం పరిధిలోని గ్రామాలకు నీటి సరఫరా అందిస్తుండటంతో ప్రజలకు ఊరట లభిస్తుంది.

అబద్ధాల చిట్టా..బాబు మేనిఫెస్టో !

- ఓటమి భయంతో హామీలు గుప్పిస్తున్న చంద్రబాబు
- బీజేపీనే నమ్మడం లేదు
- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



అలేబాదులో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



గార్లదిన్నెలో మహిళలకు అభివాదం చేస్తున్న ఆర్థిక మంత్రి రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్యాపిలి: ఓటమి భయంతోనే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అబద్ధాల మేనిఫెస్టోను ప్రజల్లోకి వదిలారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. మండల పరిధిలోని మునిమడుగు, అలేబాదు, అలేబాదుతండా, గార్లదిన్నె, ఊటకొండ గ్రామాల్లో శనివారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలసి మంత్రి ఆయా గ్రామాల్లో వీధులను కలియతిరిగారు. అనంతరం ఆయా గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి బుగ్గన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. టీడీపీ, బీజేపీ, జనసేన కలసి కూటమిగా ఏర్పడి ప్రజల చెవిలో పూలు పెట్టారని, అదో అబద్ధాల చిట్టా అని మంత్రి ఎద్దేవా చేశారు. కూటమికి ఓటమి భయం పట్టుకున్నందునే ఉచిత హామీలు గుప్పించారని, వీటిని బీజేపీనే నమ్మడం లేదన్నారు. కూటమి మేనిఫెస్టోలో వండి వార్చిన నమ్మశక్యం కాని హామీలను చూసి బీజేపీ పెద్దలు సైతం విస్మయానికి లోనయ్యారన్నారు. దీంతో ‘‘ఆ పాపం మనకెందుకులే’అనే ధోరణిలో కూటమి మేనిఫెస్టోలో ప్రధాని మోదీ ఫొటో వేసేందుకు అనుమతి లభించలేదన్నారు. మరో వైపు మేనిఫెస్టో విడుదల సమయంలో బీజేపీ రాష్ట్ర ఇంచార్జ్ కనీసం దాన్ని తాకేందుకు కూడా ఇష్టపడలేదన్నారు. 2014లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాటి మేనిఫెస్టోలో ఒక్క హామీ కూడా చంద్రబాబు నాయుడు అమలు చేయలేదని మంత్రి తెలిపారు. మే 13 జరుగనున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకు ఓటు వేయాలని అనుకుంటున్న వారు ఒక్క సారి బాబు ట్రాక్‌రికార్డును పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు.

కోట్లకు మతి భ్రమించింది....

డోన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డికి మతి భ్రమించి మాట్లాడుతున్నారని మంత్రి బుగ్గన విమర్శించారు. డోన్ నియోజకవర్గంలో దాదాపు రూ. 3 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరిగినా... ఏమి జరగలేదంటూ కోట్ల ప్రచారం చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని ఎద్దేవా చేశారు. కోట్ల డోన్‌లో అడుగుపెట్టిన 20 రోజుల్లోనే ప్యాపిలి, పెద్దపొదిళ్ల, తాడూరులో టీడీపీ మూకలు రెచ్చిపోయి దాడులు చేసుకోవడం ఫ్యాక్షన్‌ను గుర్తు చేయడం కాకపోతే మరేమిటని మంత్రి ప్రశ్నించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు అలేబాదు బాలయ్య, గార్లదిన్నె రామసుబ్బయ్య, వెంకటేశ్ నాయక్, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



గార్లదిన్నెలో మహిళలకు అభివాదం చేస్తున్న మంత్రి బుగ్గన



అలేబాదుతండాలో నృత్యం చేస్తున్న తండా మహిళలు



అలేబాదుతండాలో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి

మంత్రి బుగ్గనకు ఘనస్వాగతం

- అడుగడుగునా పూలవర్షం
- ఆకట్టుకున్న మహిళల నృత్యాలు

ప్యాపిలి: మండల పరిధిలోని మునిమడుగు, అలేబాదు, అలేబాదుతండా, గార్లదిన్నె, ఊటకొండలో శనివారం రోడ్‌షో, ఇంటింటి ప్రచారం చేసిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ శివారు ప్రాంతాల్లోనే భారీ ఎత్తున బాణసంచా కాల్చిన యువత మంత్రికి ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాల మధ్య మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రికి అడుగడుగునా పూలవర్షం కురిపించి అభిమానాన్ని చాటుకున్నారు ప్రజలు. అలేబాదు తండా మహిళల నృత్యాలు ఆకట్టుకున్నాయి. గార్లదిన్నెలో యువకులు జెండాలు చేతపట్టి కేరింతలు కొట్టారు. జై జగన్...జై బుగ్గన అంటూ చిన్నారులు మంత్రి ర్యాలీ ముందు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలేబాదు తండాలో సావిత్రిబాయి తమ గ్రామానికి మరుగుదొడ్లు మంజూరు చేయాలని మంత్రిని కోరగా ఎన్నికలు ముగిసిన తర్వాత అన్ని అభివృద్ధి కార్యక్రమాలు వెంటనే ప్రారంభిస్తామన్నారు. ఊటకొండలో సెల్‌టవర్‌ను ఏర్పాటు చేపిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

గార్లదిన్నెలో ఇద్దరు దొంగలున్నారు..జాగ్రత్త

మండల పరిధిలోని గార్లదిన్నెలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి బుగ్గన ఆ గ్రామానికి చెందిన ఇద్దరు టీడీపీ నాయకులకు చురకలు అంటించారు. మొన్నటి వరకు వైఎస్సార్‌సీపీలో ఉండి ఆ టీడీపీ నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారారన్నారు. ఒకరు (వీఆర్వో మల్లారెడ్డిని ఉద్దేశించి) ప్రభుత్వంలో ఉంటూ ప్రజల సొమ్మును దోచుకుంటున్నాడని, మరొకరు (మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సీమ సుధాకర్ రెడ్డిని ఉద్దేశించి) ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నాడని మంత్రి విమర్శించారు. ఈ ఇద్దరు దొంగల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారడం వీరికి వెన్నుతో పెట్టిన విద్య అని మంత్రి బుగ్గన ఎద్దేవా చేశారు.

ఊపందుకున్న ఎన్నికల ప్రచారం



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేష్,



మహిళలతో మాట్లాడుతున్న ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం

డోన్ : ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం విస్తృతం చేశారు. శనివారం డోన్ పట్టణంలో కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, ఆర్ట్ రమణ, సుమలత సురేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మిరెడ్డి, ధారా ప్రతాప్‌రెడ్డి, సురేష్, తిరుపతయ్య, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- పట్టణ పరిధిలోని కొండపేట, జెండాకట్ట వీధిలో ముస్లిం మతపెద్దలు అక్బర్ బాషా, రియాజ్, అబ్దుల్లాతో కలిసి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం ఎన్నికల ప్రచారం చేశారు. మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకున్న పార్టీని చిత్తుగా ఓడించి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు.



చిరు వ్యాపారులను ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బేతంచెర్ల: పట్టణంలోని కొత్తపేట, శ్రీనగర్, బేగరిపేట కాలనీల్లో 8 వార్డు కౌన్సిలర్ డీ. హుసేన్‌బీ, వైఎస్సార్‌సీపీ నాయకులు దస్తగిరి, సంధాని బాషా, పెద్దయ్య ఎన్నికల ప్రచారం చేశారు. అదేవిధంగా 14 వార్డు కౌన్సిలర్ కోట్ల మధు సూదన్ కాలనీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేసిన అభివృద్ధిని వివరించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : ప్రజా సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పాలన సాగించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని టంగుటూరు, కైప, కాపులపల్లి, ఇల్లూరు కొత్తపేట, తమ్మడపల్లె గ్రామంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే కాటసాని రోడ్డుషో, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసానికి ఆయా గ్రామాల ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ప్రతిఒక్కరి అభివాదం చేస్తూ ఎమ్మెల్యే ముందుకు సాగారు. ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. టీడీపీ నాయకులు ఓటమి భయంతో పచ్చిఅబద్దాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. టంగుటూరులో కొత్తగా ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీడీపీ హయాంలో మంజూరైందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పేర్కొనడం విడ్డురంగా ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నిర్మించిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ప్రజలకు చేసిందేమీ లేదని, అప్పట్లో ఎస్సార్‌బీసీకి నీరు విడుదల చేయించాలని రైతుల పలుసార్లు కోరినా స్పందించలేదన్నారు. ఈ సంవత్సరం తాను రైతుల విన్నపం మేరకు నీటిని విడుదల చేయించి అండగా నిలిచానని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్ మేనిఫెస్టో అన్నివర్గాల ప్రజలకు సంతృప్తికరంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. నెరవేర్చగల హామీలనే సీఎం మేనిఫెస్టోలో చేర్చారన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో 600 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఎన్నికల నేపథ్యంలో సూపర్‌సిక్స్ అంటూ మళ్లీ మోసం చేసేందుకు కల్లబొల్లి మాటలతో ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు తనతో పాటు ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు అత్తార్‌జాహెద్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు జి సూర్యనాగమద్దిలేటి, వెంకటరమణ,కె లక్ష్మమ్మ, వెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మహానంది రెడ్డి, మద్దిలేటిరెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, హనుమంతురెడ్డి, పెద్దశివారెడ్డి, నాగేశ్వరరెడ్డి, మురళీ మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, ప్రతాప్‌యాదవ్, జాన్‌సుధాకర్, నరహరి, నారాయణ, వెంకటేశ్వర్లు, మహేష్, కొండారెడ్డి, కుళ్లాయిరెడ్డి, గోపాల్, మధు తదితరులు పాల్గొన్నారు.

తండ్రిని గెలిపించాలని తనయుడి ప్రచారం



బేతంచెర్ల బైనపల్లె గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి



బేతంచెర్ల పట్టణంలో మంత్రి బుగ్గనకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న అనిరుద్దీన్ రెడ్డి

బేతంచెర్ల: తండ్రి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మండల పరిధిలోని సీతారామాపురం, శంకరాపురం, బైనపల్లె గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి, సీతారామాపురం, శంకరాపురం సర్పంచ్‌లు చిట్టి వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశ్వరమ్మ, నాయకులు జయ ప్రకాశ్‌రెడ్డితో కలిసి కలియ తిరిగారు. ప్రజలకు అభివాదం చేస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. విద్య, వైద్య రంగాలు, గ్రామాలకు రహదారులు, శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రి బుగ్గనను గెలిపించాలని అర్జున్ రెడ్డి ప్రజలను అభ్యర్థించారు.

= పట్టణంలోని శ్రీనగర్ కాలనీల్లో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని గెలిపించాలని అల్లుడు అనిరుద్దీన్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, కాలనీనాయకులు దస్తగిరి, అక్బర్ బాషా, జయరామిరెడ్డి, పెద్ద హుసేన్, వెంకటేశ్వర చారి, రమణ, పూలమౌలాలీతో కలిసి విస్తృతంగా పర్యటించారు. అలాగే హనుమాన్ నగర్ కాలనీలో కౌన్సిలర్ నాగజ్యోతి, నాయకులు వలీ బాషా, నాగార్జున ప్రచారం చేశారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్



సుంకేసులలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని తిరుపాల్ రెడ్డి

కోవెలకుంట్ల: నవరత్న పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని 1, 2 వార్డు పరిధిలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అక్బర్‌బాషా, నౌషాద్, మునీర్, అంజాద్, జహంగీర్, అఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

అవుకు: మండల పరిధిలోని సుంకేసుల, చెర్లోపల్లె గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకుడు చల్లా విక్రాంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ తల్లం సుబ్రమణ్యం, నాయకులు పార్థసారథిరెడ్డి,అయ్యపురెడ్డి, తొలసిరెడ్డి, మంచాల నాగేశ్వర రెడ్డి, పురుషోత్తం రెడ్డి, తిరుమలేష్ రెడ్డి, చిన్న కంబగిరిస్వామి, వెంకటేశ్వర్లు, శేషఫణి శెట్టి, తదితర నాయకులు పాల్గొన్నారు.

బనగానపల్లె : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి గుండం శేషిరెడ్డి,జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డిలు కోరారు. మండలంలోని పలుకూరు గ్రామంలో శనివారంసాయంత్రం వీరు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కామని బాలుడు, వడ్డెర వెంకటేష్,గుండం సురేంద్రారెడ్డి, మండ్ల భూపాల్‌రెడ్డి,కాటసాని పుల్లారెడ్డి, బషీర్ మధు తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: పట్టణంలోని దేశాయ్‌వీధి, కటికవీధి, గుద్దేటివీధి, గడ్డవీధి, తదితర ప్రాంతాల్లో శనివారం మండల కో ఆప్షన్‌మెంబర్, మైనార్టీ నాయకుడు దిల్క్ బాషా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రామిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మస్తాన్, మహబూబ్ ఉసేన్, రహంతుల్లా, వలి, జమీర్, టైలర్ల సంఘం నాయకులు ఉసేని, మధుసూదన్‌రెడ్డి, బ్రహ్మం, ఈశ్వరయ్య, భాష, రాముడు, రామయ్య, విష్ణు, సజ్జాద్, రహీం పాల్గొన్నారు.

బనగానపల్లె : పట్టణ పరిధిలోని ఓల్డ్ రైస్‌మిల్లు ఏరియాలో శనివారం ఉదయం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబులరెడ్డి, కోడలు మేధాశ్రీరెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే సాయంత్రం ఎన్జీఓ కాలనీ, ఓంశాంతి ఏరియా, పంచామపేట, రవికిరణ్ పబ్లిక్ స్కూల్ ఏరియాల్లో ప్రచారం నిర్వహించారు. బనగానపట్టణంలో జరిగిన అభివృద్ధిని వారు ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసులు, జగదీశ్వరరెడ్డి, పెద్దన్న, భరత్, అబ్దుల్లా, మధుసూదన్ పాల్గొన్నారు.



పలుకూరులో ప్రచారం చేస్తున్న గుండం నాగేశ్వరరెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న దిల్క్ బాషా



మహిళను ఓటు అభ్యర్థిస్తున్న కాటసాని ఓబులరెడ్డి, కాటసాని మేధాశ్రీరెడ్డి

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన రజక కుటుంబాలు

బనగానపల్లె రూరల్ : కోవెలకుంట్ల మండలం గుళ్లదుర్తి గ్రామానికి చెందిన జైభీమ్ పార్టీ నాయకులు శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే స్థానిక స్వగృహంలో నల్లగట్ల గిరి, నల్లగట్ల రాజా, లీల శివయ్య, శివబాల ఓబులేసు, చిన్నపుల్లయ్య, సురేష్ తదితరులకు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలుకప్పి సాదరంగా ఆహ్వానించారు.



ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన గుళ్లదుర్తికి చెందిన జై భీమ్ పార్టీ నాయకులు

వెంకటాపురంలో టీడీపీకి ఝులక్

బనగానపల్లె రూరల్ : ఇటీవల టీడీపీలో చేరిన మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన 13 రజక కుటుంబాలు మళ్లీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరి ఝులక్ ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే స్థానిక స్వగృహంలో చాకలిసుబ్బలక్షమ్మ, చాకలి తిరపతయ్య, చాకలి వెంకట రాముడు, చాకలి నడిపెన్న, చాకలి నర్సమ్మ, చాకలి సుధ, చాకలి బాలక్క, చాకలి తిరుపతమ్మ, చాకలి లక్ష్మీదేవి, చాకలి రామాంజనేయులు, చాకలి రాములమ్మ, చాకలి మధు, చాకలి సరోజ తదితరులు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. వైఎస్సార్‌సీపీ మద్దతుదారులను టీడీపీ నాయకులు ప్రలోభపెడుతూ కండువాలు కప్పి ప్రచారం చేసుకోవడం తగదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని సూచించారు.

30 మంది వైఎస్సార్‌సీపీలో చేరిక

బేతంచెర్ల: పట్టణంలోని దుర్గాపేట కాలనీకి చెందిన 30 మంది శనివారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో లక్ష్మిగారి లక్ష్మయ్య, మధు, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, రాము, మద్దమ్మ, లక్ష్మీదేవమ్మ, వెంకటేశ్వరమ్మ, రామలక్ష్మి, మహేశ్వరి, చిన్నమ్మతోపాటు మరో 19 మందికి ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన దుర్గాపేట కాలనీవాసులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్థంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
డోన్, బనగానపల్లె
90100 55532 (డోన్)
99122 20581 (బనగానపల్లె)
Office mail : sakshiknladvt@gmail.com